



## శ్రీవారి సేవలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



తిరుమల,మేజర్ న్యూస్ ఫిబ్రవరి 21 : కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో గల్లా జైదేవ్ తో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.....స్వామి వారి దర్శనం చాలా అద్భుతంగా జరిగిందని మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రారంభించిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ను పర్యవేక్షించామన్నారు. భక్తులకు తక్కువ సమయంలో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను వాడుతూ ఈ సెంటర్ను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. విమానశ్రయాల నిర్వహణ, ప్రయాణికుల రాకపోకలు, భద్రతను పర్యవేక్షించేందుకు విమానయాన శాఖలో కూడా ఇలాంటి కమాండ్ సెంటర్ ఏర్పాటు చేసే ఆలోచన ఉందని, తిరుమలలోని మోడల్ను తాము అధ్యయనం చేస్తామని చెప్పారు. 2014లో 74గా ఉన్న విమానశ్రయాల సంఖ్య ప్రస్తుతం ప్రధాని మోదీ నాయకత్వంలో 165కి చేరిందని, భవిష్యత్తులో ప్రతి ఏడాది 10% వృద్ధి రేటుతో ఈ రంగం దూసుకుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేవాలయాల పవిత్రతను, సంస్కృతి సంప్రదాయాలను కాపాడటం ప్రతి ప్రభుత్వం యొక్క ప్రధాన బాధ్యత అని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం మనసా వాచా కర్మణా అందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## దళిత యువకుడు మృతి విచారణకు ఆదేశం

- నిజాలు బయటకు రావాలి
- శాసన సభ్యులు నక్క ఆనంద్ బాబు



ఏపీ స్టేట్ బ్యూరో : దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం మృతి కేసులో సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ కావడాన్ని టీడీపీ శాసన సభ్యులు నక్కా ఆనందబాబు స్వాగతించారు. కేసు దర్యాప్తు పురోగతిపై దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టత కోరుతూ సమయపరిమితి విధించడం కీలక పరిణామమని ఆయన అభిప్రాయపడ్డారు. 2022 మే 19న చోటుచేసుకున్న ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అప్పట్లో బాధితుడి శరీరంపై గాయాలు ఉన్నప్పటికీ, కేసు నమోదు విధానం మరియు ప్రారంభ దర్యాప్తు తీరు వివాదాస్పదమయ్యాయి. ఈ నేపథ్యంలో విచారణను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు., "దళిత యువకుడి మరణం విషయంలో ఎటువంటి రాజకీయ ప్రభావం లేకుండా పూర్తి స్థాయిలో నిజాలు బయటపడాలి. కోర్టు పర్యవేక్షణలో జరిగే విచారణ వల్ల బాధిత కుటుంబానికి న్యాయం జరిగే అవకాశం పెరుగుతుంది" అని అన్నారు. ఇతర సభ్యులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## వైసీపీ నేత బుట్టా రేణుకకు ఎల్ఐసీ షాక్!

**-రూ.65 కోట్ల ఆస్తుల వేలానికి నోటీసులు**



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : వైసీపీ కీలక నేత, మాజీ ఎంపీ బుట్టా రేణుకకు ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ బిగ్ షాక్ ఇచ్చింది. ఆమె దంపతులకు చెందిన తనఖా ఆస్తులను వేలం వేయనున్నట్లు సంస్థ అధికారిక ప్రకటన విడుదల చేసింది. మార్చి 24న ఈ-ఆక్షన్ నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది.

**రూ.340 కోట్ల రుణం... వడ్డీతో రూ.782 కోట్లు**

వివరాల ప్రకారం, బుట్టా రేణుక మరియు ఆమె భర్త నీలకంఠ తమ ఆస్తులను తనఖా పెట్టి ఎల్ఐసీ నుంచి సుమారు రూ.340 కోట్ల రుణం పొందారు. ప్రారంభంలో కొన్ని నెలల పాటు ఈఎంఐలు చెల్లించినప్పటికీ, అనంతరం చెల్లింపులు నిలిచిపోయినట్లు తెలుస్తోంది. వడ్డీతో కలిపి మొత్తం బకాయిలు రూ.782 కోట్లకు చేరినట్లు సమాచారం. బకాయిల పరిష్కారం కోసం పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందన రాకపోవడంతో చివరకు ఆస్తుల వేలానికి నిర్ణయం తీసుకున్నట్లు ఎల్ఐసీ పేర్కొంది.

**వేలం వేయనున్న ఆస్తి వివరాలు :** హైదరాబాద్లోని కేపీహెచ్బీ కాలనీలో సర్వే నెంబర్ 1009లో ఉన్న 3823 చదరపు గజాల స్థలాన్ని వేలం వేయనున్నారు. ప్రస్తుతం ఆ స్థలంలో మెరిడియన్ స్కూల్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ఆస్తి కనీస ధరను రూ.65 కోట్లుగా నిర్ణయించారు. బెంగళూరు బ్రాంచ్కు చెందిన ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ అధికారులు ఈ ప్రకటన జారీ చేశారు.


**రాజకీయ ప్రస్థానం :** వ్యాపార రంగంలో స్థిరపడిన బుట్టా రేణుక 2014లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. అదే ఏడాది కర్నూలు లోక్సభ స్థానం నుంచి విజయం సాధించారు. అనంతరం రాజకీయ పరిణామాల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీకు మద్దతు ప్రకటించారు. 2019లో తిరిగి వైసీపీ గూటికి చేరుకున్నప్పటికీ ఆ ఎన్నికల్లో టికెట్ దక్కలేదు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్గా బాధ్యతలు నిర్వర్తించారు. 2024 ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోటీ చేసే అవకాశం రాలేదు.

**విద్య, రియల్ ఎస్టేట్ రంగాల్లో విస్తృత వ్యాపారాలు**

బుట్టా కుటుంబం రాజకీయాల్లోకి రాకముందు నుంచే 'బుట్టా గ్రూప్ ఆఫ్ కంపెనీస్' పేరిట విద్య, ఆటోమొబైల్, హాస్పిటాలిటీ, రియల్ ఎస్టేట్ రంగాల్లో వ్యాపారాలు నిర్వహించింది. ముఖ్యంగా విద్యాసంస్థల నిర్వహణలో విస్తృత పెట్టుబడులు పెట్టినట్లు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి.

## సీఎం సహాయ నిధితో పేదల వైద్యసేవలకు ఆర్థిక భరోసా


**రూ.35.35 లక్షల చెక్కులు పంపిణీ**



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : చిత్తూరు నియోజకవర్గంలో పేదల ఆరోగ్య సేవలకు అండగా నిలుస్తూ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మరోసారి సేవా మనసును చాటుకున్నారు. శుక్రవారం చిత్తూరులో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు రూ.35,35,182 విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదలకు వైద్య సేవలు అందించేందుకు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. వైద్య చికిత్స కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి లేకుండా ప్రభుత్వం సాయం అందిస్తోందని పేర్కొన్నారు. చిత్తూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు 201 మందికి రూ.2.23 కోట్ల సాయం అందించినట్లు వెల్లడించారు.ప్రజల కోసం నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతూ, ప్రభుత్వ పథకాలతో పాటు స్వంత నిధుల నుంచి కూడా కోట్లాది రూపాయలు వెచ్చించి నిరుపేదలకు అండగా నిలుస్తున్నారని స్థానికులు కొనియాడుతున్నారు. 'జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్' ద్వారా కూడా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్లో పలువురికి చెక్కులు అందజేశారు.

# చెత్త రాజకీయాలకు తావులేదు!

- ఆర్థిక విధ్వంసం నుంచి బయటకు ఏపీ
- శ్రీవారి ప్రసాద పవిత్రతపై రాజీ లేదు
- అవినీతి, రౌడీ రాజకీయాలను అడ్డుకుంటాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో,అమరావతి : రాష్ట్రాన్ని గత పాలకులు ఆర్థిక విధ్వంసం చేసి పరిశ్రమలను తరిమేశారని ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు తీవ్ర విమర్శలు చేశారు. ఆంధ్రప్రదేశ్కు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీసి, ప్రభుత్వ ఆస్తులు, కార్యాలయాలు, భవిష్యత్ ఆదాయాన్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని ఆరోపించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించామని, రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామని తెలిపారు. టీచర్లు, పోలీసు కానిస్టేబుళ్లకు ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు ఉండేలా వేగంగా పనులు చేపట్టి, కొత్త రహదారుల నిర్మాణం కూడా కొనసాగిస్తున్నామని వివరించారు.

**శ్రీవారి ప్రతిష్ఠపై రాజకీయాలు చేయొద్దు**

శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రతిష్ఠను దిగజార్చేలా కొందరు ప్రవర్తిస్తున్నారని సీఎం మండిపడ్డారు. గత పాలకులు శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కూడా నాసిరకంగా తయారు చేయించారని ఆరోపించారు. సరఫరా చేసిన నెయ్యిని పరీక్షించగా జంతువుల కొవ్వు ఉన్నట్లు ల్యాబ్ నివేదిక వచ్చిందని తెలిపారు. దీనిపై ఏర్పాటు చేసిన సిట్ విచారణలో అది అసలు నెయ్యే కాదని వెల్లడైందన్నారు.లడ్డూ ప్రసాదం అంశాన్ని తాము ప్రస్తావిస్తే అవినీతి జరిగిందని చెబుతూ, తిరిగి హెరిటేజ్పై ఆరోపణలు చేయడం దురుద్దేశపూరితమని వ్యాఖ్యానించారు. శ్రీవారి పవిత్రతను దెబ్బతీసే అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేశారు.

**చట్టం కఠినంగా వ్యవహరిస్తుంది**

రాష్ట్రంలో గంజాయి రవాణా పెరిగిందని, మదనపల్లెలో గంజాయి సేవించి మానవ మృగంగా ప్రవర్తించిన ఘటనను ప్రస్తావిస్తూ సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డల జోలికి వస్తే అది వారి చివరి రోజు అవుతుందని హెచ్చరించానని తెలిపారు. చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని, ఆ భయంతోనే నిందితుడు ప్రాణాలు తీసుకున్నాడని పేర్కొన్నారు.

**రౌడీ రాజకీయాలకు చెక్**

రాష్ట్రంలో కొందరు చెత్త రాజకీయాలు, రౌడీ రాజకీయాలు చేస్తున్నారని సీఎం విమర్శించారు. పరామర్శల పేరుతో వెళ్లి వారి కార్ల కింద మనుషులు చనిపోతే పట్టించుకోరని ఆరోపించారు. బూతులు తిట్టిన వారిని, రౌడీయిజం చేసిన వారిని పరామర్శించే వారు బాధితులను మాత్రం చూడరని వ్యాఖ్యానించారు.ఎన్నికల ముందు తనను అరెస్టు చేసి జైలులో పెట్టారని, జైల్లో నుంచి తిరిగి రారని చాలామంది చెప్పినా తాను ఎప్పుడూ భయపడలేదని చెప్పారు. ప్రజల కోసమే, రాష్ట్రం కోసమే ఇప్పటికీ పోరాటం చేస్తున్నానని స్పష్టం చేశారు.

**రాజకీయ ప్రక్షాళనకు ప్రజల మద్దతు అవసరం**

రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తన ఒక్కడిదే కాకుండా ప్రజలందరిదని సీఎం అన్నారు. చెడును నిరాకరించే ధైర్యం ప్రజల్లో రావాలని, అప్పుడే రాజకీయ ప్రక్షాళన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. "దొంగే దొంగా దొంగా అనే పరిస్థితి వచ్చింది. దీనిని అడ్డుకుని తీరతాం" అని హెచ్చరించారు.

# 'ఉద్యమి' సభ్యత్వ నమోదు విస్తృతంగా సాగాలి

- ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రణాళికాబద్ధంగా క్షేత్రస్థాయికి వెళ్లాలి
- 25 పార్లమెంటు నియోజకవర్గాలకు సమన్వయకర్తల నియామకం
- టెలీ కాన్ఫరెన్స్లో మంత్రి నాదెండ్ల మనోహర్ దిశానిర్దేశం



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : జనసేన పార్టీ 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రజలతో మమేకమై సమష్టిగా ముందుకు తీసుకెళ్లాలని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. ఉప ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఉన్నత ఆశయాలతో ప్రారంభిస్తున్న ఈ సభ్యత్వ నమోదు ఒక యజ్ఞమని పేర్కొన్నారు.

ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం సజావుగా సాగేందుకు సమన్వయకర్తలతో శనివారం మధ్యాహ్నం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శాసనసభ, మండలి సమావేశాలకు హాజరవుతూనే మిగిలిన సమయాన్ని పూర్తిగా పార్టీకి కేటాయించాలని సూచించారు. రెండు వారాల సమయాన్ని సమష్టిగా వినియోగించుకుని క్షేత్రస్థాయిలో పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు.

**క్షేత్రస్థాయి నివేదికలు- భవిష్యత్తు వ్యూహాలకు ఆధారం**

పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాజకీయ కార్యక్రమంగా భావించి ప్రతి ఇంటికీ వెళ్లాలని సూచించారు. ప్రజల అభిప్రాయాలు, స్థానిక సమస్యలు, పార్టీపై ఉన్న సానుకూల-ప్రతికూల అంశాలను నమోదు చేసి స్పష్టమైన నివేదిక తయారు చేయాలని తెలిపారు. ఈ నివేదికలు భవిష్యత్తు కార్యక్రమాలకు, స్థానిక సంస్థల ఎన్నికలకు దోహదపడతాయని పేర్కొన్నారు.సాంకేతిక సమస్యలు తలెత్తినా పార్టీ ఐటీ విభాగం వెంటనే పరిష్కరిస్తుందని తెలిపారు. కేంద్ర కార్యాలయంలో ముగ్గురు సభ్యులతో ప్రత్యేక సమన్వయ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

**కొత్త సభ్యుల చేరికపై దృష్టి**

శాసనమండలి ప్రభుత్వ విప్, పార్టీ అధ్యక్షుల రాజకీయ కార్యదర్శి పిడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ, రెన్యూవల్స్తో పాటు కొత్త సభ్యులను చేర్చడం కీలకమన్నారు. ముఖ్యంగా జెన్-జీ తరాన్ని పార్టీకి దగ్గర చేయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గం నుంచి 75 నుంచి 100 మంది 'సాధక్'లను ఎంపిక చేసి సభ్యత్వ నమోదు బాధ్యతలు అప్పగించాలని భావిస్తున్నట్లు తెలిపారు.గతంలో 12.6 లక్షల మంది సభ్యత్వం తీసుకున్నారని, ఈసారి దానికంటే రెట్టింపు లక్ష్యంగా పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వంలో మిత్రపక్షంగా కొనసాగుతూ నిర్వహిస్తున్న తొలి సభ్యత్వ నమోదు కార్యక్రమం కావడంతో దీనిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని పేర్కొన్నారు.

**25 పార్లమెంటు నియోజకవర్గాల సమన్వయకర్తలు**

పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు 25 పార్లమెంటు నియోజకవర్గాలకు సమన్వయకర్తలను నియమించారు. శ్రీకాకుళం- కోరికాన రవికుమార్, విజయనగరం- లోకం నాగమాధవి, విశాఖపట్నం - సిహెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్, అనకాపల్లి - పంచకర్ల రమేష్ బాబు, అరకు -సుందరపు విజయ్ కుమార్, కాకినాడ - తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, అమలాపురం - బత్తుల బలరామకృష్ణ, రాజమండ్రి - కందుల దుర్గేష్, నరసాపురం - చిల్లపల్లి శ్రీనివాసరావు, ఏలూరు - గిడ్డి సత్యనారాయణ, విజయవాడ -బొమ్మిడి నాయకర్, మచిలీపట్నం - వల్లభనేని బాలశౌరి, గుంటూరు -పిడుగు హరిప్రసాద్, నరసరావుపేట -పంతం నానాజీ, బాపట్ల - పత్సమట్ల ధర్మరాజు, ఒంగోలు - కొణతాల రామకృష్ణ, నెల్లూరు - బొలిశెట్టి శ్రీనివాస్, కడప - టి.సి. వరుణ్, రాజంపేట - కళ్యాణం శివ శ్రీనివాసరావు (కె.కె.), కర్నూలు - చిలకం మధుసూదన్ రెడ్డి, నంద్యాల -కిలారు రోశయ్య, అనంతపురం - డా. పి. హరిప్రసాద్, హిందూపూర్ - ఎస్.కె. రియాజ్, చిత్తూరు - వేగుళ్ల లీలాకృష్ణ, తిరుపతి - ఆరణి శ్రీనివాసులు నియమితులయ్యారు. కేంద్ర కార్యాలయ సమన్వయకర్తలుగా చందు సాంబశివరావు, గంజి చిరంజీవి, డా. కె. శరత్ కుమార్ బాధ్యతలు నిర్వర్తిస్తారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం మనందరి సమష్టి బాధ్యత. ప్రజలతో మమేకమై పార్టీ సిద్ధాంతాలను విస్తరించాలి, అని నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.

# నేతన్నకు వెంకన్న దీవెన

- ఆప్కోతో టీటీడీ ఒప్పందం
- ఆర్డర్ జారీచేసిన టీటీడీ మార్కెటింగ్ అధికారులు
- కండువాలు, దుశ్శాలువాలు, ఇతర వస్త్రాల పంపిణీ చేయాలని ఆర్డర్
- ఆప్కో చరిత్రలో తొలిసారి టీటీడీ ఆర్డర్ రాక
- నేతన్నలకు 365ల రోజుల ఉపాధి కల్పనలో మరో ముందుడుగు
- టీటీడీ పాలకమండలికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రధాన ప్రతినిధి : చేనేత రంగ అభివృద్ధికి, ఆప్కో బలోపేతానికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలిస్తున్నాయి. నేతన్నలకు 365 రోజులు ఉపాధి కల్పన లక్ష్యంగా పలు సంస్థలతో ఆప్కో ఒప్పందం చేసుకుంటోంది. దీనిలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ)తోనూ ఆప్కో ఒప్పందం చేసుకుంది. కలియుగ దైవం తిరుమల తిరుపతి వెంకన్న స్వామిని దర్శించుకునే భక్తులకు వేదాశీర్వచనంలో అందజేసే కండువాలు, దుపట్టాలు, కాటన్ బ్లౌజ్ లు టీటీడీకి సరఫరా చేయడానికి ఆప్కో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు టీటీడీ మార్కెటింగ్ శాఖ నుంచి ఆర్డర్ కాపీ ఆప్కో కు వచ్చింది. టీటీడీ నుంచి ఆప్కో కు ఇటువంటి ఆర్డర్ ఇదే మొదటిసారి కావడం విశేషం. తిరుమల తిరుపతి వెంకన్న దర్శనానికి రోజూ వేలాది మంది భక్తులు వస్తుంటారు. వారిలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సైతం ఉంటున్నారు. తిరుమలకు విచ్చేసే వీఐపీలకు వెంకన్న ప్రత్యేక దర్శనంతో వేద పండితులు వేదాశ్వీరచనం కూడా అందజేస్తుంటారు. వేదాశీర్వచనం చేసే సమయంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు, స్వామి చిత్ర పటంతో పాటు కండువాలు, దుశ్శాలువాలు, కాటన్ బ్లౌజ్ లు అందజేయడం సంప్రదాయంగా వస్తోంది. దీనిలో భాగంగా కండువాలు, దుశ్శాలువాలు, కాటన్ బ్లౌజ్ లు సరఫరా చేయాలని ఆప్కోకు టీటీడీ మార్కెటింగ్ అధికారులు ఆర్డర్ ఇచ్చారు. మొదటి విడతగా మూడు వేల కండువాలు, అయిదు వేల దుశ్శాలువాలు, 90 వేల కాటన్ అప్పర్ లు, 75 వేల కాటన్ బ్లౌజ్ లు తిరుమల దేవస్థానానికి సరఫరా చేయాలోని ఆ ఆర్డర్ లో టీటీడీ అధికారులు పెర్కొన్నారు. టీటీడీకి అందజేసే కండువాలు, దుపట్టాలు, కాటన్ బ్లౌజ్ లపై ఓం నమో వేంకటేశాయ అని తెలుగులో, సంస్కృతంలో ముద్రించాలని టీటీడీ స్పష్టం చేసింది.

**-ఆప్కో చరిత్రలో మొదటిసారి టీటీడీ ఆర్డర్**

భక్తులకు అందజేసే కండువాలు, శాలువాలు, కాటన్ బ్లౌజ్ లు సరఫరా బాధ్యత గతంలో తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్ కు ఉండేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత నేతన్నలకు ఏడాది పాటు ఉపాధి కల్పనే లక్ష్యంలో భాగంగా టీటీడీ నుంచి ఆప్కో కు ఆర్డర్ వచ్చేలా చేసిన కృషి ఫలించింది. ఈ అవార్డు రావడంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత, అధికారులు పాత్ర మరువలేనిది. ఆప్కో ఏర్పడి 51 ఏళ్లలో మొదటిసారి టీటీడీ నుంచి ఆర్డర్ రావడం విశేషం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత చేనేత రంగ అభివృద్ధికి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. ముఖ్యంగా నేతన్నలకు నిత్యం ఉపాధి కల్పించే దిశగా కో ఆప్టెక్స్, టాటా, తనేరియా, బిర్లా ఆద్యం సంస్థలతో ఆప్కో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఆర్డర్ తో రాష్ట్రంలో చేనేతలకు మరింత ఉపాధి లభించనుందని చేనేత సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# డ్రగ్స్‌పై ఈగల్ ఉక్కుపాదం

- 157 కేసులు..
- 1,12,000 కేజీల గంజాయి ధ్వంసం
- 2025లో గంజాయి పూర్తిగా నిర్మూలనం
- 2026లో ఆర్థిక మూలాలపై దృష్టి
- విజయవాడలో ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ వెల్లడి




ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాష్ట్రంలో మాదకద్రవ్య నేరస్తుల ట్రాకింగ్ వ్యవస్థ (నార్కోటిక్స్ ఆఫెండర్స్ ట్రాకింగ్ సిస్టమ్) అమలు చేసి, రాష్ట్ర,అంతర్రాష్ట్రంగా 80 చెక్‌పోస్టుల ఏర్పాటు 1,12,000 కేజీల గంజాయి ధ్వంసం చేసి, 157 కేసుల్లో శిక్షలు పడే విధంగా చేశామని ఏపీ ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ తెలిపారు. విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఐజీ ఆకే రవికృష్ణ 2025లో ఈగల్ సాధించిన విజయాలు, 2026 కార్యాచరణ ప్రణాళికను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకత్వంలో జిల్లా ఎస్పీలు, కలెక్టర్లు, అటవీ, వ్యవసాయ, రెవెన్యూ శాఖల సమన్వయంతో డ్రగ్స్ నియంత్రణపై సమగ్ర చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 10,190 మంది అధికారులకు శిక్షణఇచ్చి, నార్కో కోఆర్డినేషన్ సెంటర్ (ఎన్‌కార్డ్) మెకానిజాన్ని సమర్థంగా వినియోగించామని చెప్పారు. 2024 సెప్టెంబర్‌లో జరిగిన సమీక్షలో అల్లూరి సీతారామరాజు జిల్లా గంజాయి సాగుకు కేంద్రంగా గుర్తించబడిందని గుర్తుచేసిన ఆయన, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరును మోసే పవిత్ర నేలపై గంజాయి సాగు ఉండకూడదనే సంకల్పంతో 'ఆపరేషన్ చైతన్యం' ప్రారంభించామని తెలిపారు.

డ్రోన్ సర్వైలెన్స్, శాటిలైట్ మ్యాపింగ్, కార్డన్ సెర్చ్ ఆపరేషన్స్, అవగాహన కార్యక్రమాలు, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహంతో రాష్ట్రంలో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించగలిగామని వెల్లడించారు. ఈ చర్యలకు జాతీయ స్థాయిలో ప్రశంసలు లభించాయని పేర్కొన్నారు. ఓపియాడ్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు "ఆపరేషన్ గరుడ" అమలు చేస్తున్నామని, "రైళ్లలో ఈగల్ ప్రత్యేక నిఘా కార్యక్రమం" ద్వారా 21 రకాల రైళ్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యాసంస్థల పరిసరాల్లో డ్రగ్స్, పొగాకు ఉత్పత్తుల నియంత్రణ కోసం "ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్" కింద 45 వేల దుకాణాలను తనిఖీ చేసి రూ.75 లక్షల జరిమానాలు విధించామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 40 వేల విద్యాసంస్థల్లో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేసి 20 లక్షల మంది విద్యార్థులకు అవగాహన కల్పించామని చెప్పారు.

అక్రమ మాదకద్రవ్యాలు మరియు మానసిక ప్రభావిత పదార్థాల అక్రమ రవాణా నిరోధక చట్టం, 1988 చట్టాన్ని 2025లో విస్తృతంగా అమలు చేసి 96 మంది పునరావృత నేరస్తులను జైలుకు పంపించామని తెలిపారు. సుమారు 296 ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు చెప్పారు.

డ్రగ్స్‌పై సమాచారం అందించేందుకు 1972 ఈగల్ కాల్ సెంటర్ పనిచేస్తోందని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.2026లో డ్రగ్ నెట్‌వర్క్‌ల ఆర్థిక మూలాలపై దృష్టి సారించడం, టెక్నాలజీ ఆధారిత మానిటరింగ్ విస్తరణ, మహిళల్లో అవగాహన కార్యక్రమాలు, ఇంటి వద్దకే ఈగల్" కార్యక్రమం కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు."డ్రగ్స్ సమాజానికి శత్రువు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి.

ప్రజల సహకారంతో మరిన్ని విజయాలు సాధిస్తాం,అని ఐజీ ఆకే రవికృష్ణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈగల్ ఆపరేషన్స్ ఎస్పీ కె. మహేశ్వర రాజు, డీఎస్పీలు దుర్గాప్రసాద్, సింగయ్య, సీఐ ఎం. రవీంద్ర, ఆర్ఐ నాగార్జున, ఎస్సై వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య,ఉపాధి హబ్‌గా చిత్తూరు

- "ఎస్వీవై సేవా రత్" తొలి క్షేత్రస్థాయి సమావేశం
- త్వరలో చిత్తూరులో రెండు యూనివర్సిటీల ఏర్పాటు
- చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్




ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : చిత్తూరు నగర సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తోందని, ఇప్పటికే రోడ్ల విస్తరణ, ఎక్స్‌ప్రెస్ హైవేలు, బుల్లెట్ ట్రైన్ కనెక్టివిటీ, విశ్వవిద్యాలయాల స్థాపనకు చర్యలు ప్రారంభమయ్యాయని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పేర్కొన్నారు. శనివారం విజయ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన చిత్తూరు స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ సొసైటీ "ఎస్వీవై సేవా రత్న" తొలి క్షేత్రస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావుతో కలిసి హాజరైన ఎమ్మెల్యే, చిత్తూరు నగర అభివృద్ధి దిశగా తీసుకుంటున్న చర్యలను వివరించారు. నగరాన్ని స్మార్ట్ సిటీ ప్రమాణాలతో అభివృద్ధి చేయడం, మౌలిక వసతులను మెరుగుపరచడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

మౌలిక వసతులకు ప్రాధాన్యం


నగరంలో ప్రధాన రహదారుల విస్తరణ, కొత్త బైపాస్‌లు, రింగ్ రోడ్లు, ఎక్స్‌ప్రెస్ హైవే ప్రణాళికలు వేగంగా అమలు అవుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. రాబోయే కాలంలో బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్‌తో చిత్తూరుకు వేగవంతమైన రవాణా సదుపాయం లభిస్తుందని, పరిశ్రమలు, ఐటీ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని పేర్కొన్నారు.

**చిత్తూరులో రెండు యూనివర్సిటీలు..**

చిత్తూరు యువత ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న యూనివర్సిటీ ఏర్పాటు కలలు త్వరలో తీరనున్నాయని.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో.. కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇచ్చిన హామీ మేరకు చిత్తూరులో రెండు విశ్వవిద్యాలయాలు ఏర్పాటు కానున్నాయని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. చిత్తూరు నగరాన్ని ఉన్నత విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కొత్త యూనివర్సిటీలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, పరిశోధనా సంస్థల స్థాపనకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. యువతకు స్థానికంగానే ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమన్నారు. ఇంజనీరింగ్, మెడికల్, అగ్రి-టెక్, డేటా సైన్స్ రంగాల్లో ప్రత్యేక కోర్సులు ప్రవేశపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. చిత్తూరులో స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేసి, యువతను ఆవిష్కరణల దిశగా ప్రోత్సహిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఐటీ పార్కులు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, అగ్రో ఆధారిత పరిశ్రమలకు అనుకూల వాతావరణం సృష్టిస్తామని చెప్పారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు సూక్ష్మ వ్యాపార అవకాశాలు కల్పించే ప్రణాళికలు అమలు చేస్తున్నామని వివరించారు. చిత్తూరు స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పర్యావరణ హిత ప్రాజెక్టులు, సీసీ కెమెరా నిఘా వ్యవస్థ, స్మార్ట్ వీధి దీపాలు, పార్కుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థల ఆధునికీకరణ చేపడుతున్నామని తెలిపారు. పౌర సేవలను ఆన్‌లైన్ ద్వారా అందించే విధానాలు అమలు చేయనున్నట్లు చెప్పారు.ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు మాట్లాడుతూ చిత్తూరు అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు. మేయర్ ఎస్. అముద నగరాభివృద్ధిలో పౌరుల సహకారం కీలకమని పేర్కొన్నారు.సమావేశంలో నగర అభివృద్ధి ప్రణాళికలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. యువత నుంచి పలు సూచనలు స్వీకరించి, వాటిని కార్యాచరణలోకి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు.

**భవిష్యత్ దిశ**

రాబోయే ఐదేళ్లలో చిత్తూరును విద్య, ఉపాధి, పారిశ్రామిక, సాంకేతిక రంగాల్లో ముందంజలో నిలబెట్టేలా సమగ్ర ప్రణాళిక అమలు చేస్తామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ స్పష్టం చేశారు. "చిత్తూరు నగరం భవిష్యత్తులో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుంది" అని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సొసైటీ ప్రతినిధులు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## శ్రీవారి సేవలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



తిరుమల,మేజర్ న్యూస్ ఫిబ్రవరి 21 : కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో గల్లా జైదేవ్ తో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.....స్వామి వారి దర్శనం చాలా అద్భుతంగా జరిగిందని మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రారంభించిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ను పర్యవేక్షించామన్నారు. భక్తులకు తక్కువ సమయంలో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను వాడుతూ ఈ సెంటర్ను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. విమానశ్రయాల నిర్వహణ, ప్రయాణికుల రాకపోకలు, భద్రతను పర్యవేక్షించేందుకు విమానయాన శాఖలో కూడా ఇలాంటి కమాండ్ సెంటర్ ఏర్పాటు చేసే ఆలోచన ఉందని, తిరుమలలోని మోడల్ను తాము అధ్యయనం చేస్తామని చెప్పారు. 2014లో 74గా ఉన్న విమానశ్రయాల సంఖ్య ప్రస్తుతం ప్రధాని మోదీ నాయకత్వంలో 165కి చేరిందని, భవిష్యత్తులో ప్రతి ఏడాది 10% వృద్ధి రేటుతో ఈ రంగం దూసుకుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేవాలయాల పవిత్రతను, సంస్కృతి సంప్రదాయాలను కాపాడటం ప్రతి ప్రభుత్వం యొక్క ప్రధాన బాధ్యత అని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం మనసా వాచా కర్మణా అందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## దళిత యువకుడు మృతి విచారణకు ఆదేశం

- నిజాలు బయటకు రావాలి
- శాసన సభ్యులు నక్క ఆనంద్ బాబు



ఏపీ స్టేట్ బ్యూరో : దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం మృతి కేసులో సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ కావడాన్ని టీడీపీ శాసన సభ్యులు నక్కా ఆనందబాబు స్వాగతించారు. కేసు దర్యాప్తు పురోగతిపై దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టత కోరుతూ సమయపరిమితి విధించడం కీలక పరిణామమని ఆయన అభిప్రాయపడ్డారు. 2022 మే 19న చోటుచేసుకున్న ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అప్పట్లో బాధితుడి శరీరంపై గాయాలు ఉన్నప్పటికీ, కేసు నమోదు విధానం మరియు ప్రారంభ దర్యాప్తు తీరు వివాదాస్పదమయ్యాయి. ఈ నేపథ్యంలో విచారణను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు., "దళిత యువకుడి మరణం విషయంలో ఎటువంటి రాజకీయ ప్రభావం లేకుండా పూర్తి స్థాయిలో నిజాలు బయటపడాలి. కోర్టు పర్యవేక్షణలో జరిగే విచారణ వల్ల బాధిత కుటుంబానికి న్యాయం జరిగే అవకాశం పెరుగుతుంది" అని అన్నారు. ఇతర సభ్యులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## వైసీపీ నేత బుట్టా రేణుకకు ఎల్ఐసీ షాక్!

### -రూ.65 కోట్ల ఆస్తుల వేలానికి నోటీసులు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : వైసీపీ కీలక నేత, మాజీ ఎంపీ బుట్టా రేణుకకు ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ బిగ్ షాక్ ఇచ్చింది. ఆమె దంపతులకు చెందిన తనఖా ఆస్తులను వేలం వేయనున్నట్లు సంస్థ అధికారిక ప్రకటన విడుదల చేసింది. మార్చి 24న ఈ-ఆక్షన్ నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది.

**రూ.340 కోట్ల రుణం... వడ్డీతో రూ.782 కోట్లు**

వివరాల ప్రకారం, బుట్టా రేణుక మరియు ఆమె భర్త నీలకంఠ తమ ఆస్తులను తనఖా పెట్టి ఎల్ఐసీ నుంచి సుమారు రూ.340 కోట్ల రుణం పొందారు. ప్రారంభంలో కొన్ని నెలల పాటు ఈఎంఐలు చెల్లించినప్పటికీ, అనంతరం చెల్లింపులు నిలిచిపోయినట్లు తెలుస్తోంది. వడ్డీతో కలిపి మొత్తం బకాయిలు రూ.782 కోట్లకు చేరినట్లు సమాచారం. బకాయిల పరిష్కారం కోసం పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందన రాకపోవడంతో చివరకు ఆస్తుల వేలానికి నిర్ణయం తీసుకున్నట్లు ఎల్ఐసీ పేర్కొంది.

**వేలం వేయనున్న ఆస్తి వివరాలు :** హైదరాబాద్లోని కేపీహెచ్బీ కాలనీలో సర్వే నెంబర్ 1009లో ఉన్న 3823 చదరపు గజాల స్థలాన్ని వేలం వేయనున్నారు. ప్రస్తుతం ఆ స్థలంలో మెరిడియన్ స్కూల్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ఆస్తి కనీస ధరను రూ.65 కోట్లుగా నిర్ణయించారు. బెంగళూరు బ్రాంచ్కు చెందిన ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ అధికారులు ఈ ప్రకటన జారీ చేశారు.

**రాజకీయ ప్రస్థానం :** వ్యాపార రంగంలో స్థిరపడిన బుట్టా రేణుక 2014లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. అదే ఏడాది కర్నూలు లోక్‌సభ స్థానం నుంచి విజయం సాధించారు. అనంతరం రాజకీయ పరిణామాల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీకు మద్దతు ప్రకటించారు. 2019లో తిరిగి వైసీపీ గూటికి చేరుకున్నప్పటికీ ఆ ఎన్నికల్లో టికెట్ దక్కలేదు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2024 ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోటీ చేసే అవకాశం రాలేదు.

**విద్య, రియల్ ఎస్టేట్ రంగాల్లో విస్తృత వ్యాపారాలు**

బుట్టా కుటుంబం రాజకీయాల్లోకి రాకముందు నుంచే 'బుట్టా గ్రూప్ ఆఫ్ కంపెనీస్' పేరిట విద్య, ఆటోమొబైల్, హాస్పిటాలిటీ, రియల్ ఎస్టేట్ రంగాల్లో వ్యాపారాలు నిర్వహించింది. ముఖ్యంగా విద్యాసంస్థల నిర్వహణలో విస్తృత పెట్టుబడులు పెట్టినట్లు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి.

## సీఎం సహాయ నిధితో పేదల వైద్యసేవలకు ఆర్థిక భరోసా


### రూ.35.35 లక్షల చెక్కులు పంపిణీ



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : చిత్తూరు నియోజకవర్గంలో పేదల ఆరోగ్య సేవలకు అండగా నిలుస్తూ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మరోసారి సేవా మనసును చాటుకున్నారు. శుక్రవారం చిత్తూరులో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు రూ.35,35,182 విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదలకు వైద్య సేవలు అందించేందుకు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. వైద్య చికిత్స కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి లేకుండా ప్రభుత్వం సాయం అందిస్తోందని పేర్కొన్నారు. చిత్తూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు 201 మందికి రూ.2.23 కోట్ల సాయం అందించినట్లు వెల్లడించారు. ప్రజల కోసం నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతూ, ప్రభుత్వ పథకాలతో పాటు స్వంత నిధుల నుంచి కూడా కోట్లాది రూపాయలు వెచ్చించి నిరుపేదలకు అండగా నిలుస్తున్నారని స్థానికులు కొనియాడుతున్నారు. 'జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్' ద్వారా కూడా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో పలువురికి చెక్కులు అందజేశారు.

# చెత్త రాజకీయాలకు తావులేదు!

- ఆర్థిక విధ్వంసం నుంచి బయటకు ఏపీ
- శ్రీవారి ప్రసాద పవిత్రతపై రాజీ లేదు
- అవినీతి, రౌడీ రాజకీయాలను అడ్డుకుంటాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో,అమరావతి : రాష్ట్రాన్ని గత పాలకులు ఆర్థిక విధ్వంసం చేసి పరిశ్రమలను తరిమేశారని ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు తీవ్ర విమర్శలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీసి, ప్రభుత్వ ఆస్తులు, కార్యాలయాలు, భవిష్యత్ ఆదాయాన్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని ఆరోపించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించామని, రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామని తెలిపారు. టీచర్లు, పోలీసు కానిస్టేబుళ్లకు ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు ఉండేలా వేగంగా పనులు చేపట్టి, కొత్త రహదారుల నిర్మాణం కూడా కొనసాగిస్తున్నామని వివరించారు.

**శ్రీవారి ప్రతిష్ఠపై రాజకీయాలు చేయొద్దు**

శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రతిష్ఠను దిగజార్చేలా కొందరు ప్రవర్తిస్తున్నారని సీఎం మండిపడ్డారు. గత పాలకులు శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కూడా నాసిరకంగా తయారు చేయించారని ఆరోపించారు. సరఫరా చేసిన నెయ్యిని పరీక్షించగా జంతువుల కొవ్వు ఉన్నట్లు ల్యాబ్ నివేదిక వచ్చిందని తెలిపారు. దీనిపై ఏర్పాటు చేసిన సిట్ విచారణలో అది అసలు నెయ్యే కాదని వెల్లడైందన్నారు. లడ్డూ ప్రసాదం అంశాన్ని తాము ప్రస్తావిస్తే అవినీతి జరిగిందని చెబుతూ, తిరిగి హెరిటేజ్‌పై ఆరోపణలు చేయడం దురుద్దేశపూరితమని వ్యాఖ్యానించారు. శ్రీవారి పవిత్రతను దెబ్బతీసే అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేశారు.

**చట్టం కఠినంగా వ్యవహరిస్తుంది**

రాష్ట్రంలో గంజాయి రవాణా పెరిగిందని, మదనపల్లెలో గంజాయి సేవించి మానవ మృగంగా ప్రవర్తించిన ఘటనను ప్రస్తావిస్తూ సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డల జోలికి వస్తే అది వారి చివరి రోజు అవుతుందని హెచ్చరించానని తెలిపారు. చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని, ఆ భయంతోనే నిందితుడు ప్రాణాలు తీసుకున్నాడని పేర్కొన్నారు.

**రౌడీ రాజకీయాలకు చెక్**

రాష్ట్రంలో కొందరు చెత్త రాజకీయాలు, రౌడీ రాజకీయాలు చేస్తున్నారని సీఎం విమర్శించారు. పరామర్శల పేరుతో వెళ్లి వారి కార్ల కింద మనుషులు చనిపోతే పట్టించుకోరని ఆరోపించారు. బూతులు తిట్టిన వారిని, రౌడీయిజం చేసిన వారిని పరామర్శించే వారు బాధితులను మాత్రం చూడరని వ్యాఖ్యానించారు. ఎన్నికల ముందు తనను అరెస్టు చేసి జైలులో పెట్టారని, జైల్లో నుంచి తిరిగి రారని చాలామంది చెప్పినా తాను ఎప్పుడూ భయపడలేదని చెప్పారు. ప్రజల కోసమే, రాష్ట్రం కోసమే ఇప్పటికీ పోరాటం చేస్తున్నానని స్పష్టం చేశారు.

**రాజకీయ ప్రక్షాళనకు ప్రజల మద్దతు అవసరం**

రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తన ఒక్కడిదే కాకుండా ప్రజలందరిదని సీఎం అన్నారు. చెడును నిరాకరించే ధైర్యం ప్రజల్లో రావాలని, అప్పుడే రాజకీయ ప్రక్షాళన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. "దొంగే దొంగా దొంగా అనే పరిస్థితి వచ్చింది. దీనిని అడ్డుకుని తీరతాం" అని హెచ్చరించారు.

# 'ఉద్యమి' సభ్యత్వ నమోదు విస్తృతంగా సాగాలి

- ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రణాళికాబద్ధంగా క్షేత్రస్థాయికి వెళ్లాలి
- 25 పార్లమెంటు నియోజకవర్గాలకు సమన్వయకర్తల నియామకం
- టెలీ కాన్ఫరెన్స్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ దిశానిర్దేశం



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : జనసేన పార్టీ 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రజలతో మమేకమై సమష్టిగా ముందుకు తీసుకెళ్లాలని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. ఉప ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఉన్నత ఆశయాలతో ప్రారంభిస్తున్న ఈ సభ్యత్వ నమోదు ఒక యజ్ఞమని పేర్కొన్నారు. ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం సజావుగా సాగేందుకు సమన్వయకర్తలతో శనివారం మధ్యాహ్నం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శాసనసభ, మండలి సమావేశాలకు హాజరవుతూనే మిగిలిన సమయాన్ని పూర్తిగా పార్టీకి కేటాయించాలని సూచించారు. రెండు వారాల సమయాన్ని సమష్టిగా వినియోగించుకుని క్షేత్రస్థాయిలో పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు.

**క్షేత్రస్థాయి నివేదికలు- భవిష్యత్తు వ్యూహాలకు ఆధారం**

పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాజకీయ కార్యక్రమంగా భావించి ప్రతి ఇంటికీ వెళ్లాలని సూచించారు. ప్రజల అభిప్రాయాలు, స్థానిక సమస్యలు, పార్టీపై ఉన్న సానుకూల-ప్రతికూల అంశాలను నమోదు చేసి స్పష్టమైన నివేదిక తయారు చేయాలని తెలిపారు. ఈ నివేదికలు భవిష్యత్తు కార్యక్రమాలకు, స్థానిక సంస్థల ఎన్నికలకు దోహదపడతాయని పేర్కొన్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తినా పార్టీ ఐటీ విభాగం వెంటనే పరిష్కరిస్తుందని తెలిపారు. కేంద్ర కార్యాలయంలో ముగ్గురు సభ్యులతో ప్రత్యేక సమన్వయ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

**కొత్త సభ్యుల చేరికపై దృష్టి**


శాసనమండలి ప్రభుత్వ విప్, పార్టీ అధ్యక్షుల రాజకీయ కార్యదర్శి పిడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ, రెన్యూవల్స్‌తో పాటు కొత్త సభ్యులను చేర్చడం కీలకమన్నారు. ముఖ్యంగా జెన్-జీ తరాన్ని పార్టీకి దగ్గర చేయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గం నుంచి 75 నుంచి 100 మంది 'సాధక్'లను ఎంపిక చేసి సభ్యత్వ నమోదు బాధ్యతలు అప్పగించాలని భావిస్తున్నట్లు తెలిపారు. గతంలో 12.6 లక్షల మంది సభ్యత్వం తీసుకున్నారని, ఈసారి దానికంటే రెట్టింపు లక్ష్యంగా పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వంలో మిత్రపక్షంగా కొనసాగుతూ నిర్వహిస్తున్న తొలి సభ్యత్వ నమోదు కార్యక్రమం కావడంతో దీనిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని పేర్కొన్నారు.

**25 పార్లమెంటు నియోజకవర్గాల సమన్వయకర్తలు**

పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు 25 పార్లమెంటు నియోజకవర్గాలకు సమన్వయకర్తలను నియమించారు. శ్రీకాకుళం- కోరికాన రవికుమార్, విజయనగరం- లోకం నాగమాధవి, విశాఖపట్నం - సిహెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్, అనకాపల్లి - పంచకర్ల రమేశ్ బాబు, అరకు -సుందరపు విజయ్ కుమార్, కాకినాడ - తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, అమలాపురం - బత్తుల బలరామకృష్ణ, రాజమండ్రి - కందుల దుర్గేష్, నరసాపురం - చిల్లపల్లి శ్రీనివాసరావు, ఏలూరు - గిడ్డి సత్యనారాయణ, విజయవాడ -బొమ్మిడి నాయకర్, మచిలీపట్నం - వల్లభనేని బాలశౌరి, గుంటూరు -పిడుగు హరిప్రసాద్, నరసరావుపేట -పంతం నానాజీ, బాపట్ల - పత్సమట్ల ధర్మరాజు, ఒంగోలు - కొణతాల రామకృష్ణ, నెల్లూరు - బొలిశెట్టి శ్రీనివాస్, కడప - టి.సి. వరుణ్, రాజంపేట - కళ్యాణం శివ శ్రీనివాసరావు (కె.కె.), కర్నూలు - చిలకం మధుసూదన్ రెడ్డి, నంద్యాల -కిలారు రోశయ్య, అనంతపురం - డా. పి. హరిప్రసాద్, హిందూపూర్ - ఎస్.కె. రియాజ్, చిత్తూరు - వేగుళ్ల లీలాకృష్ణ, తిరుపతి - ఆరణి శ్రీనివాసులు నియమితులయ్యారు. కేంద్ర కార్యాలయ సమన్వయకర్తలుగా చందు సాంబశివరావు, గంజి చిరంజీవి, డా. కె. శరత్ కుమార్ బాధ్యతలు నిర్వర్తిస్తారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం మనందరి సమష్టి బాధ్యత. ప్రజలతో మమేకమై పార్టీ సిద్ధాంతాలను విస్తరించాలి, అని నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.

# నేతన్నకు వెంకన్న దీవెన

- ఆప్కోతో టీటీడీ ఒప్పందం
- ఆర్డర్ జారీచేసిన టీటీడీ మార్కెటింగ్ అధికారులు
- కండువాలు, దుశ్శాలువాలు, ఇతర వస్త్రాల పంపిణీ చేయాలని ఆర్డర్
- ఆప్కో చరిత్రలో తొలిసారి టీటీడీ ఆర్డర్ రాక
- నేతన్నలకు 365ల రోజుల ఉపాధి కల్పనలో మరో ముందుడుగు
- టీటీడీ పాలకమండలికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రధాన ప్రతినిధి : చేనేత రంగ అభివృద్ధికి, ఆప్కో బలోపేతానికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలిస్తున్నాయి. నేతన్నలకు 365 రోజులు ఉపాధి కల్పన లక్ష్యంగా పలు సంస్థలతో ఆప్కో ఒప్పందం చేసుకుంటోంది. దీనిలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ)తోనూ ఆప్కో ఒప్పందం చేసుకుంది. కలియుగ దైవం తిరుమల తిరుపతి వెంకన్న స్వామిని దర్శించుకునే భక్తులకు వేదాశీర్వచనంలో అందజేసే కండువాలు, దుపట్టాలు, కాటన్ బ్లౌజ్ లు టీటీడీకి సరఫరా చేయడానికి ఆప్కో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు టీటీడీ మార్కెటింగ్ శాఖ నుంచి ఆర్డర్ కాపీ ఆప్కో కు వచ్చింది. టీటీడీ నుంచి ఆప్కో కు ఇటువంటి ఆర్డర్ ఇదే మొదటిసారి కావడం విశేషం. తిరుమల తిరుపతి వెంకన్న దర్శనానికి రోజూ వేలాది మంది భక్తులు వస్తుంటారు. వారిలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సైతం ఉంటున్నారు. తిరుమలకు విచ్చేసే వీఐపీలకు వెంకన్న ప్రత్యేక దర్శనంతో వేద పండితులు వేదాశ్వీరచనం కూడా అందజేస్తుంటారు. వేదాశీర్వచనం చేసే సమయంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు, స్వామి చిత్ర పటంతో పాటు కండువాలు, దుశ్శాలువాలు, కాటన్ బ్లౌజ్ లు అందజేయడం సంప్రదాయంగా వస్తోంది. దీనిలో భాగంగా కండువాలు, దుశ్శాలువాలు, కాటన్ బ్లౌజ్ లు సరఫరా చేయాలని ఆప్కోకు టీటీడీ మార్కెటింగ్ అధికారులు ఆర్డర్ ఇచ్చారు. మొదటి విడతగా మూడు వేల కండువాలు, అయిదు వేల దుశ్శాలువాలు, 90 వేల కాటన్ అప్పర్ లు, 75 వేల కాటన్ బ్లౌజ్ లు తిరుమల దేవస్థానానికి సరఫరా చేయాలోని ఆ ఆర్డర్ లో టీటీడీ అధికారులు పెర్కొన్నారు. టీటీడీకి అందజేసే కండువాలు, దుపట్టాలు, కాటన్ బ్లౌజ్ లపై ఓం నమో వేంకటేశాయ అని తెలుగులో, సంస్కృతంలో ముద్రించాలని టీటీడీ స్పష్టం చేసింది.

**-ఆప్కో చరిత్రలో మొదటిసారి టీటీడీ ఆర్డర్**

భక్తులకు అందజేసే కండువాలు, శాలువాలు, కాటన్ బ్లౌజ్ లు సరఫరా బాధ్యత గతంలో తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్ కు ఉండేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత నేతన్నలకు ఏడాది పాటు ఉపాధి కల్పనే లక్ష్యంలో భాగంగా టీటీడీ నుంచి ఆప్కో కు ఆర్డర్ వచ్చేలా చేసిన కృషి ఫలించింది. ఈ అవార్డు రావడంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత, అధికారులు పాత్ర మరువలేనిది. ఆప్కో ఏర్పడి 51 ఏళ్లలో మొదటిసారి టీటీడీ నుంచి ఆర్డర్ రావడం విశేషం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత చేనేత రంగ అభివృద్ధికి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. ముఖ్యంగా నేతన్నలకు నిత్యం ఉపాధి కల్పించే దిశగా కో ఆప్టెక్స్, టాటా, తనేరియా, బిర్లా ఆద్యం సంస్థలతో ఆప్కో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఆర్డర్ తో రాష్ట్రంలో చేనేతలకు మరింత ఉపాధి లభించనుందని చేనేత సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# డ్రగ్స్‌పై ఈగల్ ఉక్కుపాదం

- 157 కేసులు..
- 1,12,000 కేజీల గంజాయి ధ్వంసం
- 2025లో గంజాయి పూర్తిగా నిర్మూలనం
- 2026లో ఆర్థిక మూలాలపై దృష్టి
- విజయవాడలో ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ వెల్లడి




ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాష్ట్రంలో మాదకద్రవ్య నేరస్తుల ట్రాకింగ్ వ్యవస్థ (నార్కోటిక్స్ ఆఫెండర్స్ ట్రాకింగ్ సిస్టమ్) అమలు చేసి, రాష్ట్ర,అంతర్రాష్ట్రంగా 80 చెక్‌పోస్టుల ఏర్పాటు 1,12,000 కేజీల గంజాయి ధ్వంసం చేసి, 157 కేసుల్లో శిక్షలు పడే విధంగా చేశామని ఏపీ ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ తెలిపారు. విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఐజీ ఆకే రవికృష్ణ 2025లో ఈగల్ సాధించిన విజయాలు, 2026 కార్యాచరణ ప్రణాళికను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకత్వంలో జిల్లా ఎస్పీలు, కలెక్టర్లు, అటవీ, వ్యవసాయ, రెవెన్యూ శాఖల సమన్వయంతో డ్రగ్స్ నియంత్రణపై సమగ్ర చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 10,190 మంది అధికారులకు శిక్షణఇచ్చి, నార్కో కోఆర్డినేషన్ సెంటర్ (ఎన్‌కార్డ్) మెకానిజాన్ని సమర్థంగా వినియోగించామని చెప్పారు. 2024 సెప్టెంబర్‌లో జరిగిన సమీక్షలో అల్లూరి సీతారామరాజు జిల్లా గంజాయి సాగుకు కేంద్రంగా గుర్తించబడిందని గుర్తుచేసిన ఆయన, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరును మోసే పవిత్ర నేలపై గంజాయి సాగు ఉండకూడదనే సంకల్పంతో 'ఆపరేషన్ చైతన్యం' ప్రారంభించామని తెలిపారు. డ్రోన్ సర్వైలెన్స్, శాటిలైట్ మ్యాపింగ్, కార్డన్ సెర్చ్ ఆపరేషన్స్, అవగాహన కార్యక్రమాలు, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహంతో రాష్ట్రంలో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించగలిగామని వెల్లడించారు. ఈ చర్యలకు జాతీయ స్థాయిలో ప్రశంసలు లభించాయని పేర్కొన్నారు. ఓపియాడ్ దుర్వినియోగాన్ని అరికట్టేం దుకు "ఆపరేషన్ గరుడ" అమలు చేస్తున్నామని, "రైళ్లలో ఈగల్ ప్రత్యేక నిఘా కార్యక్రమం" ద్వారా 21 రకాల రైళ్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యాసంస్థల పరిసరాల్లో డ్రగ్స్, పొగాకు ఉత్పత్తుల నియంత్రణ కోసం "ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్" కింద 45 వేల దుకాణాలను తనిఖీ చేసి రూ.75 లక్షల జరిమానాలు విధించామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 40 వేల విద్యాసంస్థల్లో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేసి 20 లక్షల మంది విద్యార్థులకు అవగాహన కల్పించామని చెప్పారు.

**AU SMALL FINANCE BANK LIMITED**
(A Scheduled Commercial Bank)
(CIN:L36911RJ1996PLC011381)
Regd. Office: 19-A, Dhuleshwar Garden, Ajmer Road, Jaipur - 302001

**APPENDIX IV [SEE RULE 8(I)] POSSESSION NOTICE (For Immovable Property)**

Whereas, The undersigned being the Authorized Officer of the **AU Small Finance Bank Limited (A Scheduled Commercial Bank)** under the "Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest [Act, 2002 (54 of 2002)] and in exercise of Powers conferred under Section 13 (12) read with [rule 3] of the Security Interest (Enforcement) Rules, 2002, issued demand notice dated **27-Aug-25** calling upon the Borrower **Gandodi Govindu, Gandodi Shiva Sankaramma, (Loan Account No. 23630000031891)** to repay the amount mentioned in the notices being is **Rs. 15,07,149/- (Rs. Fifteen Lac Seven Thousand One Hundred Forty-Nine Only)** a within 60 days from the date of receipt of the said notice.

WHEREAS, **Fincare Small Finance Bank Ltd.,** has amalgamated with **AU Small Finance Bank Ltd.,** by virtue of the scheme of amalgamation by the Reserve Bank of India with effect from 1st of April 2024. By virtue of this scheme of amalgamation, the aforementioned loan account has been transferred to AU Small Finance Bank Ltd., including but not limited to the entire amount payable by you all in respect of the said credit/financial assistance granted, along with the underlying security and security interest in respect of the mortgaged property.

The borrower/co-borrower/mortgagor/guarantor having failed to repay the amount, notice is hereby given to the borrower/mortgagor and the public in general that the undersigned has taken possession of the property described herein below in exercise of powers conferred on him/her under Sub-section (4) of section 13 of Act read with Rule 8 of the Security Interest Enforcement Rules, 2002 on this the **16th day of February of the year 2026.**

The borrower/co-borrower/mortgagor/guarantor in particular and the public in general is hereby cautioned not to deal with the property and any dealings with the property will be subject to the charge of the **AU Small Finance Bank Limited (A Scheduled Commercial Bank)** for an amount of **Rs. 15,07,149/- (Rs. Fifteen Lac Seven Thousand One Hundred Forty-Nine Only) as on 26-Aug-25** and interest and expenses thereon until full payment.

"The borrower's attention is Invited to provisions of sub section (8) of section 13 of the Act read with rule 8 (6), in respect of time available, i.e. 30 days from this intimation, to redeem the secured assets."

**Description of immovable properties**

(As Per The Regd. Sale Deed. No. 258/2013, Dt. 04-03-2013) Newly Construction House Property In Survey Number 199-1 An Extent Of 0.03 Cents Situated In R.D Of Ananthapuramu And S.R.D Of Singanamala, Narpala Grama Polam, Naroala Gram Panchayath In Between Measuring : East - West : 41 Feet Or 12.49 Mtrs; North -South On Eastern Side : 35 Feet Or 10.66 Mtrs. North - South On Western Side : 30 Feet Or 9.14 Mtrs. Total Extent : Ac.0.03 Cents Or 148.05 Sq.Yards **East: Rastha, West: Exectutants' Land North: Plot Of Thirupalamma, South: Property Of Sunke Ramaiah**

-sd-
Date : 16/Feb/2026 Authorised Officer
Place : Ananthapuramu, Andhra Pradesh AU Small Finance Bank Limited

# విద్య,ఉపాధి హబ్‌గా చిత్తూరు

- "ఎస్వీవై సేవా రత్" తొలి క్షేత్రస్థాయి సమావేశం
- త్వరలో చిత్తూరులో రెండు యూనివర్సిటీల ఏర్పాటు
- చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : చిత్తూరు నగర సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తోందని, ఇప్పటికే రోడ్ల విస్తరణ, ఎక్స్‌ప్రెస్ హైవేలు, బుల్లెట్ ట్రైన్ కనెక్టివిటీ, విశ్వవిద్యాలయాల స్థాపనకు చర్యలు ప్రారంభమయ్యాయని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పేర్కొన్నారు. శనివారం విజయ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన చిత్తూరు స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ సొసైటీ "ఎస్వీవై సేవా రత్న" తొలి క్షేత్రస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావుతో కలిసి హాజరైన ఎమ్మెల్యే, చిత్తూరు నగర అభివృద్ధి దిశగా తీసుకుంటున్న చర్యలను వివరించారు. నగరాన్ని స్మార్ట్ సిటీ ప్రమాణాలతో అభివృద్ధి చేయడం, మౌలిక వసతులను మెరుగుపరచడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

మౌలిక వసతులకు ప్రాధాన్యం

నగరంలో ప్రధాన రహదారుల విస్తరణ, కొత్త బైపాస్‌లు, రింగ్ రోడ్లు, ఎక్స్‌ప్రెస్ హైవే ప్రణాళికలు వేగంగా అమలు అవుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. రాబోయే కాలంలో బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్‌తో చిత్తూరుకు వేగవంతమైన రవాణా సదుపాయం లభిస్తుందని, పరిశ్రమలు, ఐటీ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని పేర్కొన్నారు.

**చిత్తూరులో రెండు యూనివర్సిటీలు..**

చిత్తూరు యువత ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న యూనివర్సిటీ ఏర్పాటు కలలు త్వరలో తీరనున్నాయని.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో.. కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇచ్చిన హామీ మేరకు చిత్తూరులో రెండు విశ్వవిద్యాలయాలు ఏర్పాటు కానున్నాయని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. చిత్తూరు నగరాన్ని ఉన్నత విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కొత్త యూనివర్సిటీలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, పరిశోధనా సంస్థల స్థాపనకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. యువతకు స్థానికంగానే ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమన్నారు. ఇంజనీరింగ్, మెడికల్, అగ్రి-టెక్, డేటా సైన్స్ రంగాల్లో ప్రత్యేక కోర్సులు ప్రవేశపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. చిత్తూరులో స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేసి, యువతను ఆవిష్కరణల దిశగా ప్రోత్సహిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఐటీ పార్కులు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, అగ్రో ఆధారిత పరిశ్రమలకు అనుకూల వాతావరణం సృష్టిస్తామని చెప్పారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు సూక్ష్మ వ్యాపార అవకాశాలు కల్పించే ప్రణాళికలు అమలు చేస్తున్నామని వివరించారు. చిత్తూరు స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పర్యావరణ హిత ప్రాజెక్టులు, సీసీ కెమెరా నిఘా వ్యవస్థ, స్మార్ట్ వీధి దీపాలు, పార్కుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థల ఆధునికీకరణ చేపడుతున్నామని తెలిపారు. పౌర సేవలను ఆన్‌లైన్ ద్వారా అందించే విధానాలు అమలు చేయనున్నట్లు చెప్పారు.

